ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 203 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 30 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



డిజిటల్ మోసాల
బాధ్యత బ్యాంకులదే

బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

బ్యాంకులను జవాబుదారీ చేయాలి

విద్యావంతులు కూడా బాధితులు కావడం ఆశ్చర్యకరం

డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

డిజిటల్ మోసాలు పెరుగుతున్న వేళ సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. డిజిటల్ మోసాల బాధితులకు నష్ట పరిహారం చెల్లించేలా బ్యాంకులను జవాబుదారీగా చేయాలని చెప్పింది. ఒకవేళ బ్యాంక్ తగిన శ్రద్ధ వహించడంలో విఫలమవడం వల్లే మోసం జరిగినట్లు రుజువైతే, డిజిటల్ అరెస్టుల వంటి నేరాల బాధితులకు వారు కోల్పోయిన మొత్తాన్నైనా నష్టపరిహారంగా అందించాలని ఆదేశించింది. బాధితులకు తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదిత నియంత్రణ చట్రం తప్పనిసరిగా నిబంధనలు కల్పించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్ట్ కుంభకోణం అంశంపై సుమోటోగా విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. డిసెంబర్ 31 నాటికి అమల్లోకి రానున్న ఆర్‌బీఐ కేవైసీ సవరణ ఆదేశాలను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రతిపాదిత మార్గదర్శకాల పరిధిలోకి వచ్చే ఆర్థిక సంస్థల వివరాలను, బాధితులకు నష్టపరిహారం అందించడానికి పరిశీలిస్తున్న చర్యలను తెలియజేయాలని ధర్మాసనం ఆర్‌బీఐని కోరింది.

తెలంగాణ అభివృద్ధికి
పూర్తిస్థాయిలో సహకరిస్తున్న కేంద్రం

పెట్టుబడిదారులు తమ లక్ష్యాలను రెట్టింపు చేసుకోవాలని పిలుపు

పెట్టుబడిదారుల సూచనలను ప్రభుత్వ విధానాలుగా అమలు

ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారత్

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' కర్టెన్ రైజర్ లో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)



తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భద్రత కల్పించి, వాటి వృద్ధికి అవసరమైన ప్రభుత్వ సహకారం అందించడం తన బాధ్యతని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టుబడిదారులకు భరోసా కల్పించారు. గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్టుబడిదారులు తమ పెట్టుబడి లక్ష్యాలను రెట్టింపు చేసుకోవాలని, వారికి సంరక్షకుడిగా ఉంటానని హామీ ఇచ్చారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచ దేశాల పారిశ్రామిక వేత్తలను ఆయన స్వయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ , రాష్ట్ర మంత్రులు, పలు దేశాల దౌత్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాలను వివరిస్తూ, 2034 నాటికి రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు, మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు, వరంగల్, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాలు వంటి అభివృద్ధి ప్రాజెక్టులను ప్రస్తావిస్తూ, పెట్టుబడిదారుల సూచనలను ప్రభుత్వ విధానాల్లో అమలు చేస్తామని, తెలంగాణ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి విషయంలో కేంద్రంతో కలసి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రెండు కొత్త విమానాశ్రయాలను కేంద్రం మంజూరు చేసిందని వివరించారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.దేశంలో హైదరాబాద్‌లో ఏరోస్పేస్ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ బీజం వేశారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రధాని పీవీ నరసింహారావు దేశంలో ఎల్పీజీ సంస్కరణలు ప్రవేశపెట్టారని పునరుద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన పీవీ తెలంగాణ వ్యక్తి కావటం గర్వకారణమని అన్నారు. హైదరాబాద్ చుట్టూ ఆర్ఆర్ఆర్ నిర్మిస్తామని కేంద్రం ఇప్పటికే హామీ ఇచ్చిందని, అది హైదరాబాద్‌కు మరో గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు.అన్ని రాష్ట్రాలు కలిసివస్తేనే దేశ ఎగుమతులు పెరుగుతాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. తెలంగాణ నిర్దేశించుకున్న మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని అభినందించిన కేంద్రమంత్రి బలంగా కృషి చేస్తే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి భారతీయులంతా కలిసి పని చేయాలని ఈ సూత్రాన్నే ప్రధాని మోదీ తమకు సూచించారని పీయూష్ గోయల్ వెల్లడించారు. ప్రధాని మోదీ మాకు ఇచ్చిన మార్గదర్శకత్వం ఇప్పటికీ తన మదిలో మెదులుతూనే ఉందన్నారు.కొత్త రాష్ట్రమైనా పెట్టుబడుల సాధనలో తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉందని భారత్ బయోటెక్ సీఎండీ సుచిత్ర ఎల్లా అన్నారు.

కేటీఆర్‌కు సారీ చెప్పిన కొండా సురేఖ

నేను గతంలో ఆధారాలు లేకుండా కేటీఆర్‌కు హీరోయిన్లతో సంబంధాలు అంటగట్టాను

అప్పుడు అలా మాట్లాడాల్సింది కాదు : మాజీ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకు రాలు కొండా సురేఖ. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పారు. గతంలో ఆయనపై చేసిన వ్యక్తిగత, నిరాధారమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరిణామంతో ఆమె తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు జోరందుకు న్నాయి. అప్పట్లో ప్రతిపక్షంపై చేసిన రాజకీయ విమర్శల్లో భాగంగానే ఆ వ్యాఖ్యలు చేశానని, కేటీఆర్‌ను గానీ, ఆయన కుటుంబ సభ్యులను గానీ ఉద్దేశపూర్వకంగా కించపరిచే ఉద్దేశం తనకు లేదని సురేఖ తన పోస్టులో స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ నుంచి కొండా సురేఖను తొలగించిన కొన్ని రోజులకే ఈ పరిణామం జరగడం గమనార్హం. సరైన వివరణ ఇవ్వకుండా తనను మంత్రి పదవి నుంచి తొలగించడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ మహిళను కావడం వల్లే తనను తప్పించారా అని కూడా ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో కొండా సురేఖ, ఆమె భర్త మురళి కాంగ్రెస్‌ను వీడి తిరిగి సొంత గూటికి (బీఆర్ఎస్) చేరవచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కేటీఆర్‌తో ఉన్న పాత విభేదాలను పరిష్కరించుకుని, పార్టీలో చేరేందుకు మార్గం సుగమం చేసుకోవడంలో భాగంగానే ఈ క్షమాపణ చెప్పారని విశ్లేషకులు భావిస్తున్నారు.



ట్రైన్‌లో చార్జింగ్‌పై ఆంక్షలు

ఇకపై రాత్రి 11 నుంచి 5 గంటల మధ్య కుదరదు

కోచ్ లలో ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందే

అన్ని జోన్లకు రైల్వే బోర్డు ఆదేశాలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)


భారతీయ రైల్వే ట్రైన్లలో ఛార్జింగ్ పాయింట్ల గురించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇక మీదట రైలు ప్రయాణికులు తమ మొబైల్ ఫోన్‌లను రాత్రంతా ఛార్జింగ్‌లో ఉంచుకోవడానికి అనుమతించరు. రాత్రి 11 గంటల నుండి ఉదయం 5 గంటల మధ్య ఛార్జింగ్ పాయింట్లను తప్పనిసరిగా ఆపివేయాలని రైల్వే బోర్డు అన్ని జోనల్ రైల్వేలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. రాత్రిపూట ప్రయాణాల సమయంలో కోచ్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని బోర్డు ఒక అధికారిక ప్రకటనలో రైల్వే అధికారులను ఆదేశించింది. అధికారులు, పర్యవేక్షక సిబ్బంది ఈ ఆదేశాన్ని కచ్చితంగా పాటించేలా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి మినహాయింపులకు తావులేదని చెప్పారు. రాత్రిపూట ప్రయాణ సమయంలో మొబైల్ ఛార్జింగ్ సర్క్యూట్‌లను నిలిపివేయాలని ఆదేశిస్తూ ఒక దశాబ్దానికి ముందే సర్క్యులర్ జారీ చేసినట్టుగా సీనియర్ రైల్వే అధికారులు తెలిపారు.

చంద్రబాబును
అభినందించిన కేటీఆర్

కరవు పరిస్థితులను గొప్పగా అధిగమించారని ప్రశంసలు

అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. ముమ్మందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు.


లాఠీ దెబ్బలకు భయపడొద్దు

రాంలీలా మార్చ్ ను జయప్రదం చేద్దాం

రాజకీయం కోసం చేస్తున్న పోరాటం కాదు

ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకే

లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు



న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నవంబర్ 1న అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఛలో ఢిల్లీ రాంలీలా మార్చ్' నిర్వహిస్తోంది. ఈ నిరసన ప్రదర్శనలో దేశప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి, ఓట్ల దొంగతనాన్ని అడ్డుకోవడానికి, భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ఈ మార్చ్ అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. పోలీసుల లాఠీలకు, బెదిరింపులకు ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. భాజపా ప్రభుత్వం తన పాతచీకటి వ్యూహాలను అమలు చేసే సాహసం చేయలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్ (ఎక్స్) ద్వారా రాహుల్ గాంధీ ప్రజలను ఉద్దేశించి సందేశం విడుదల చేశారు. "ఈ పోరాటం ఏ ఒక్క రాజకీయ పార్టీ కోసం చేస్తున్నది కాదు. ఇది భారతదేశ ఆత్మను, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి జరుగుతున్న ఉద్యమం. నరేంద్ర మోదీ, అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ల వైఖరితో విసిగిపోయిన వారంతా ఈ మార్చ్‌లో భాగస్వాములు కావాలి. రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా అడుగు ముందుకు వేయండి" అని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. దేశంలో భావప్రకటనా స్వేచ్ఛపై, ఆలోచనా విధానంపై దాడులు జరుగుతున్నాయని అనిపిస్తే యువత, విద్యార్థి సంఘాలు వెంటనే గళమెత్తాలని రాహుల్ గాంధీ కోరారు. "మీ రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా, దేశ భవిష్యత్తు కోసం మనమందరం కలసి నడవాల్సిన సమయం వచ్చింది. ఇది మన దేశ ఆత్మను కాపాడే గొప్ప ఊరేగింపు. మీ అందరినీ రాంలీలా మైదానంలో చూడటానికి ఎదురుచూస్తున్నాను" అని రాహుల్ గాంధీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

సర్ గడువు పొడిగింపు

ఏపీ, తెలంగాణ ఓటర్లకు గుడ్‌న్యూస్..

హైదరాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి భారత ఎన్నికల సంఘం గడువులను పొడిగిస్తూ సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. దీంతో ఓటర్ల వివరాల సమోదు, సవరణలు, దరఖాస్తులు, అభ్యంతరాల ప్రక్రియకు మరింత సమయం లభించనుంది. తాజా సమాచారం ప్రకారం రెండు రాష్ట్రాల్లోనూ గడువులు వేర్వేరుగా ఉన్నాయి.



ఏపీలో నవంబర్ 20 వరకు గడువు

ఏపీలో సర్ ప్రక్రియకు సంబంధించిన ..మిగతా 2లో

ప్రతి ఒక్కరిలోనూ దైవత్వాన్ని పెంపొందించు కోవాలి





బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి

పాపన్నపేట అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

మెదక్ పట్టణంలోని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బట్టి జగపతి నివాసంలో గురువారం నిర్వహించిన మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పాదుకా పూజ కార్యక్రమంలో భాగస్వాములై ఆశీస్సులు పొందారు.ఆధ్యాత్మికత, భక్తిభావం వెల్లివిరిసిన ఈ కార్యక్రమంలో స్వామివారు భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరిలోనూ దైవత్వాన్ని గుర్తించాలని, తల్లిదండ్రులకు సేవ చేయడంతోపాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సూచించారు. ప్రేమ, సేవాభావం, కర్తవ్యనిష్ఠతో జీవితాన్ని సాగించాలని బోధించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యం.పద్మా దేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్‌రెడ్డి, మెదక్ బ్రాహ్మణ మండలి సభ్యులు, వివిధ గ్రామాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 6లోపు పట్టభద్రుల ఓటరు నమోదు పూర్తి చేయాలి

బీజేపీ డివిజన్ ప్రభారి అందె బాబయ్య

అత్తాపూర్‌లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు,ట్యాంక్‌బండ్ ర్యాలీపై బీజేపీ కార్యాచరణ..

నవంబర్ 2న అమిత్ షా ర్యాలీకి పెద్దఎత్తున తరలిరావాలి:

రాజేంద్రనగర్,అక్టోబర్ 29(ప్రభాత ఉదయం)

అత్తాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు,నవంబర్ 2న ట్యాంక్‌బండ్‌పై నిర్వహించనున్న ర్యాలీ విజయవంతం చేయడంపై బీజేపీ నాయకులు కార్యాచరణ సమావేశం నిర్వహించారు.అత్తాపూర్ డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,డివిజన్ ప్రభారి అందె ఎఫెఫెఫ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 6వ తేదీలోపు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు,కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించి,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొననున్న బీజేపీ మహా పాదయాత్రలో భాగంగా నవంబర్ 2న మధ్యాహ్నం 3గంటలకు ట్యాంక్‌బండ్‌పై స్వామి వివేకానంద విగ్రహం నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్న ర్యాలీకి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ర్యాలీకి సంబంధించి ప్రజలను సమీకరించడం,కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించడం,ఇతర ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు.పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో



నిర్వహించి విజయవంతం చేయాలని అందె బాబన్న సూచించారు. ఈ సమావేశంలో పి.వెంకట్ రెడ్డి,జి.రాజు,జి.అమర్నాథ్ రెడ్డి,శశికాంత్ శర్మ,జిత్తు భాయ్,విజయ్ స్వామి,గురుప్రీత్ సింగ్,లక్ష్మీకాంత్ రెడ్డి,నరేష్ కుమార్,అంకుష్,బాలకృష్ణ,వెంకటేష్,ఎం.సరిత రెడ్డి,కె.విజయలక్ష్మి,ఉమా బాయ్,రామారావు,విమల్ శర్మ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్ , ఇతర నాయకులు..

నివాసాల మధ్య ఎస్టీపీలు వద్దు!

ప్రజారోగ్యానికి ముప్పు.. ఆదిత్యనగర్‌లో ఎస్టిపి నిర్మాణాలు నిలిపివేయాలి

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నేత రవికుమార్ యాదవ్ వినతి

శేరిలింగంపల్లి : అక్టోబర్ 29, (ప్రభాత ఉదయం)

ప్రజలు ప్రశాంతంగా జీవించాల్సిన నివాస ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ప్రశ్నించారు. ప్రజారోగ్యానికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉన్నందున శేరిలింగంపల్లి పరిధిలోని ఆదిత్యనగర్ కాలనీలో నివాస గృహాల మధ్య చేపడుతున్న ఎస్టీపీల నిర్మాణాలను నిలిపివేసి, ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీతారామరాజు ఆధ్వర్యంలో కాలనీ ప్రతినిధులతో కలిసి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ నివాస సముదాయాల మధ్య ఎస్టీపీల నిర్మాణం వల్ల దుర్వాసన, దోమలు, కీటకాల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతినడంతో పాటు, ప్రజారోగ్యంపైనా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగించడం సరికాదని, ఎస్టీపీల ఏర్పాటుకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించాలని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని, నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై కమిషనర్ సృజన సానుకూలంగా స్పందిస్తూ సమస్యను పరిశీలించి కాలనీవాసులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు వెంకటరెడ్డి, భరత్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సర్ గడువు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

గడువును నవంబర్ 20 వరకు పొడిగించినట్లు ఈసీ పేర్కొంది. ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి ఈ అదనపు సమయం ఉపయోగపడనుంది. తెలంగాణలోనూ సర్ గడువును నవంబర్ 26 వరకు పొడిగించినట్లు ఈసీ వెల్లడించింది. రాష్ట్రంలో ఓటర్ల నమోదు, వివరాల పరిశీలన, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించిన పనులను పూర్తి చేసేందుకు ఈ గడువు ఉపయోగపడనుంది. సవరించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపింది. అయితే, రెండు రాష్ట్రాల్లోని ప్రతి దశకు సంబంధించిన తేదీలను అధికారిక ఎన్నికల సంఘం ఉత్తర్వులతో సరిపోల్చి నిర్ధారించుకోవడం మంచిది. ఓటర్ల జాబితాలో మీ పేరు ఉందో లేదో తనిఖీ చేసుకోండి.పేరులో తప్పులు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించండి.బూత్ స్థాయి అధికారి నుంచి సమాచారం అందితే అవసరమైన వివరాలు, పత్రాలను సిద్ధంగా ఉంచుకోండి.మీ దరఖాస్తు లేదా అభ్యంతరాన్ని సమర్పించాల్సి ఉంటే సంబంధిత అధికారిక గడువును నిర్ధారించుకోండి.



మురికి కాలువ నీళ్లే రైతుకు దిక్కు!

అయిజలో దయనీయంగా మారిన అన్నదాత బతుకులు

నీటి ట్యాంకర్లకు డబ్బుల్లేక.. మురుగు నీటితోనే పంటను కాపాడుకుంటున్న వైనం

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం)

ఆరుగాలం చెమటోడ్చి, కష్టపడి పండించిన బంగారం లాంటి పంట కళ్లముందే ఎండిపోతుంటే... ఆ కన్నతల్లి లాంటి పొలాన్ని కాపాడుకోలేక రైతులు పడే నరకం వర్ణనాతీతం. కన్నీరు కూడా ఇంకిపోయి, గుండె పగిలిపోయే ఆ క్షణంలో రైతుకు ఏది దొరికితే అదే శరణ్యమవుతుంది. నేడు జోగులాంబ గద్వాల జిల్లాలో అన్నదాతల పరిస్థితి సరిగ్గా అలాగే తయారైంది.అయిజ మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన.. అందరిని కలచివేసింది. వర్షాలు లేక, కరెంటు కోతలతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న రైతన్నలకు.. మరోవైపు పెరిగిన సాగు వ్యయం నడ్డి విరుస్తోంది. చేతికి అందాల్సిన పంటపొలాలను కాపాడుకోవడానికి ప్రత్యామ్నాయాలు వెతుక్కునే స్థోమత లేక ఆ రైతులు పడ్డ పాట్లు అంతా ఇంత కాదు. నీటి ట్యాంకర్లు పెట్టి పొలాన్ని తడుపుదామంటే జేబులో చిల్లిగవ్వ లేదు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నలు చివరికి గ్రామ శివారులో పారే 'మురికి కాలువే' దిక్కయింది. ఏమాత్రం సంకోచించకుండా, ఆ మురుగు నీటినే మోటార్ల ద్వారా పైకి ఎత్తి ట్యాంకర్లలో నింపుకొని.. ఎండిపోతున్న పంట పొలాలకు నీళ్లు పారిస్తున్నారు.



ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం):

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను గురువారం కేటిదొడ్డి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. రాయచూర్ జిల్లా గాజులపాడు నుంచి ధరూర్ మండలం అల్వాల్ పాడు గ్రామానికి ఇసుక తరలిస్తున్న క్రమంలో పోలీసులు మైలగడ్డ స్టేజ్ సమీపంలో ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని, ట్రాక్టర్ డ్రైవర్ విజయ్, ఓనర్ జంగిలప్ప పై కేసు నమోదు చేశారు.



15 మంది ఒకే గర్జన.. అఖండ భారత్ మా లక్ష్యం

పాపన్నపేట, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం)

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 1న గుజరాత్‌లోని ఏకతా నగర్‌లో నిర్వహించనున్న జాతీయ సమైక్యతా కార్యక్రమంలో మెదక్ జిల్లా నుంచి 15 మంది సభ్యులు పాల్గొననున్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా సభ్యులు గురువారం ఉదయం సికింద్రాబాద్ నుంచి గుజరాత్‌కు బయలుదేరారు.దేశ సమగ్రత, ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే సభ్యులు పరేడ్‌లో పాల్గొని, భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అనే సందేశాన్ని చాటిచెప్పనున్నారు.ఈ పరేడ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననుండటంతో కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకోనుంది. యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు సర్దార్ పటేల్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.మెదక్ జిల్లా నుంచి 15 మంది సభ్యులు ఈ జాతీయస్థాయి కార్యక్రమంలో పాల్గొనడం జిల్లాకు గర్వకారణంగా నిలవనుంది. దేశ ఐక్యత, సమగ్రతను ప్రతిబింబించే పరేడ్‌లో భాగస్వాములవుతూ సర్దార్ పటేల్ స్ఫూర్తిని చాటేందుకు సభ్యులు సిద్ధమయ్యారు



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

కాంగ్రెస్ విద్రోహ పాలనపై పట్టభద్రుల తీవ్ర ఆగ్రహం: డాక్టర్ ఆంజనేయ గౌడ్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం)

పక్క రాష్ట్రం (కర్ణాటక)లో కాంగ్రెస్‌ను తిరస్కరించినట్లే, ఇక్కడ కూడా కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి భారీ విజయం ఖాయమని గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఓటర్ల నమోదు సమీక్ష సమావేశం ఆయన ముఖ్య అతిథిగా హాజరై, నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు దాని పురోగతిపై నేతలతో కలిసి క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యా, ఉపాధి రంగాలలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకు తీవ్ర విద్రోహం చేసిందన్నారు. పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏ విధంగానైతే బొక్కబోర్లా పడిందో, తెలంగాణలోనూ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు కాంగ్రెస్ సర్కార్‌కు తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని రేవంత్ సర్కార్ వైఫల్యాలకు ఈ ఎన్నికల ఫలితాలే సరైన మందు అని అన్నారు. గద్వాల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్క అర్హులైన పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను పార్టీ శ్రేణులు వేగవంతం చేయాలని, పాలమూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నేతలు హన్మంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సూర్య గౌడ్, రాఘవేంద్ర రెడ్డి, పటేల్ జనార్దన్ రెడ్డి, మరియు కౌన్సిలర్లు నరసింహులు, దుబన్న, సంటెన్న, గువ్వల గోపాల్, మోహన్ యాదవ్, చిత్తారి కిరణ్, సాకి దేవిడ్, రామకృష్ణ ముదిరాజ్, పవన్ కుమార్ సాగర్, చక్రధర్ రెడ్డి, కమ్మరి రాములతో పాటు, నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.



మల్దకల్‌లో 14 మంది బాల కార్మికులకు విముక్తి

ముగ్గురు యజమానులకు షోకాజ్ నోటీసులు

బాలలను పనుల్లో పెట్టుకుంటే రెండేళ్ల వరకు జైలు శిక్ష, రూ.50 వేల వరకు జరిమానా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి. వేణుగోపాల్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

మల్దకల్ మండలంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక రెస్క్యూ ఆపరేషన్‌లో 14 మంది బాల కార్మికులను గుర్తించి రక్షించినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి. వేణుగోపాల్ తెలిపారు. వీరిలో నెతోనిపల్లికి చెందిన 8 మంది, ఆలూరుకు చెందిన ముగ్గురు, పెద్దడ్డికి చెందిన ఇద్దరు, అరగిద్దకు చెందిన ఒకరు ఉన్నారు. పత్తి విత్తనాల పొలాల్లో పనుల కోసం మూడు వాహనాల్లో బాలలను తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి అరగిద్ద ఆంజనేయులు (రాయపురం), కురువ వీరేష్ (పెద్దెడ్డి), జమ్మన్నలపై విచారణ చేపట్టి, ముగ్గురు యజమానులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.రక్షించిన బాలలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి, కౌన్సెలింగ్ అనంతరం చైల్డ్ హోమ్‌కు తరలించారు. బాల కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం--1986 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన యజమానులకు ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా 20 వేల నుంచి 50 వేల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందన్నారు. విచారణ ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను పనులకు పంపకుండా విద్యను అభ్యసించేలా చూడాలని, బాలల హక్కులు, భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు. ఎక్కడైనా బాలలను పనుల్లో పెట్టినట్లు లేదా పనుల కోసం తరలిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని సూచించారు.ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో కార్మిక శాఖ సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు సంస్మరణ వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ పోలీసుల

రక్తదాన శిబిరాలతో తలసేమియా రోగులకు లబ్ధి

క్రమం తప్పకుండా రక్తమార్పిడి అవసరమయ్యే రోగులకు సహాయంగా తలసేమియా సికిల్ సెల్ సొసైటీ కి 560 యూనిట్ల రక్తం అందింది



నగర పోలీస్ కమిషనర్ వీ సీ సజ్జనార్ కు డీజీపీ సీ వీ ఆనంద్ తో కలిసి మెమెంటో బహుకరిస్తున్న తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సంయుక్త కార్యదర్శి అలీం బేగ్



డీజీపీ సీ వీ ఆనంద్ ను సన్మానించి మెమెంటో బహుకరిస్తున్న తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సంయుక్త కార్యదర్శి అలీం బేగ్

బుద్వేల్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం) :

పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ పోలీసులు నిర్వహించిన రక్తదాన శిబిరాల ద్వారా శివరాంపల్లిలోని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ (టీ ఎస్ సీ ఎస్)కు 560 యూనిట్ల రక్తం లభించింది. పేట్లబురుజులోని సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (సీ ఏ ఆర్) ప్రధాన కార్యాలయంలో, ఇతర పోలీసు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.సీ ఏ ఆర్ ప్రధాన కార్యాలయంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తఫ్సీర్ ఇక్బాల్, అలాగే సీ ఏ ఆర్ హెడ్‌క్వార్టర్స్, ట్రైనింగ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆర్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. టీ ఎస్ సీ ఎస్ నుండి సీనియర్ జాయింట్ సెక్రటరీ అలీం బేగ్, దుర్గాదేవి, జలీల్ ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.క్రమం తప్పకుండా రక్తమార్పిడి మీద ఆధారపడే రోగులకు, ముఖ్యంగా తలసేమియాతో జీవిస్తున్నవారికి రక్త లభ్యతను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం లక్ష్యం. హైదరాబాద్‌లోని సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో, అలాగే ఫలక్‌నుమా, శంషాబాద్, బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లతో సహా రాజేంద్రనగర్ జోన్‌లోని పోలీసు ప్రాంతాల్లో నిర్వహించిన శిబిరాల ద్వారా సేకరించిన 560 రక్త యూనిట్లు టీ ఎస్ సీ ఎస్ కు అందాయి. ఈ సమష్టి సహకారం సొసైటీకి అనుబంధంగా ఉన్న రోగుల నిరంతర రక్తమార్పిడి అవసరాలను తీర్చడంలో తోడ్పడుతుంది.పోలీసు సిబ్బంది, అధికారులు, వైద్య నిపుణులు మరియు దాతలను ఉద్దేశించి మాట్లాడిన డీజీపీ సి.వి. ఆనంద్, రక్తదానం అంటే ప్రాణాలను కాపాడటమేనని, ముఖ్యంగా తలసేమియా రోగులకు ఇది ఎంతో ముఖ్యమని నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి పాల్గొన్న పోలీసు సిబ్బందిని, వాలంటీర్లను ఆయన అభినందించారు.

పూజలలో పాల్గొన్న నాయకులు



పూజలలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి, నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, అక్కెం రాఘవేందర్ యాదవ్, సోముల రాము యాదవ్ లు



పూజలలో పాల్గొన్న సీపీఐ నాయకులు జె ఆనంద్ గౌడ్

బుద్వేల్, అక్టోబరు 29 (ప్రభాత ఉదయం)

మైలార్దేవుపల్లి డివిజన్ వినాయక్ నగర్ ఉర్రగుట్ట లో గల శ్రీ పంచముఖ అంజనేయ స్వామీ దేవాలయం లో గురువారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామీ వారికి పూజలు చేశారు. ఆయన తో పాటు నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి, అక్కెం రాఘవేందర్ యాదవ్, సోముల రాము యాదవ్, సరికొండ దుర్గేశ్, కొంపల్లి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

పూజలలో పాల్గొన్న సీపీఐ రంగారెడ్డి జిల్లా నాయకులు జె ఆనంద్ గౌడ్ :

వినాయక్‌నగర్ ఉర్రగుట్ట లోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు జౌ ఆనంద్ గౌడ్ పాల్గొని పూజలు చేశారు. ఆయన తో పాటు స్వామీ వారిని దర్శించుకున్న వారిలో కప్పె నర్సింహ్మగౌడ్, గడ్డం మల్లేశ్ యాదవ్, కె మహేందర్ ముదిరాజ్, కప్పే అంజనేయులు గౌడ్, సురేందర్ రెడ్డి, బి శ్రీకాంత్ యాదవ్, కె చంద్రయ్య, జె సదానందం గౌడ్, జె రిద్విక్ గౌడ్, కె మధు, కె సహదేవ్ గౌడ్, కె చింటు గౌడ్ లు పాల్గొన్నారు.

నేడు ఐఐఆర్ఆర్‌లో పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్, ఫార్మర్స్ డే కార్యక్రమాలు

బుద్వేల్, అక్టోబరు 29 (ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) లో ఈ నెల 30న పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్ ఫార్మర్స్ డే - 2026 కార్యక్రమాన్ని బినిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ కు చెందిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి జెయ కుమార్ ఓ ప్రకటన లో తెలి పారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బం డి సంజయ్ పాల్గొంటారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అదే సమయంలో గుజరాత్, బనస్కాంత లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం- కిసాన్) 24వ ఇన్స్టాల్మెంట్ ను విడుదల చేయనున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంబిలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురిం బి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అటారీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా, ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ కి చెందిన ఎం జయశ్రీ, ఐఐఆర్ఆర్ క్రాప్ ఇంప్రూవ్మెంట్ విభాగం హెడ్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్. వి సాయి ప్రసాద్ లు పాల్గొంటారన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి





రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి,


బోగస్ ధ్రువపత్రాలు సమర్పిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ఓటరు నమోదు ప్రక్రియలో అక్రమాలకు తావు లేకుండా చూడాలిలి

రాజేంద్రనగర్ ఆర్డీఓ, తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశాలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

ఓటరు నమోదు ప్రక్రియలో అక్రమాలకు తావు లేకుండా చూడాలని రాజేంద్రనగర్ ఆర్డీఓ, తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ [illegible] కార్యాలయం, శంషాబాద్ మున్సిపల్ [illegible] సందర్శించారు.మహబూబ్‌నగర్--రంగా [illegible] పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా దరఖాస్తుదారులు సమర్పించిన ఫారం-18లు, డిగ్రీ సర్టిఫికెట్లు, ఇతర విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ .. ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం సమర్పించిన ప్రతి ఫారం-18లోని వివరాలను, జత చేసిన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి ప్రామాణికతను నిర్ధారించాలని సూచించారు. దరఖాస్తుదారుల విద్యార్హతలు, డిగ్రీ సర్టిఫికెట్లు, ఇతర సంబంధిత పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాజేంద్రనగర్ ఆర్డీఓ, రాజేంద్రనగర్ , శంషాబాద్ తహసీల్దార్లు, శంషాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని, సమర్పించిన ధ్రువపత్రాలు నిజమైనవా, సంబంధిత దరఖాస్తుదారులకు చెందినవా అనే విషయాలను నిర్ధారించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాలు, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాల మధ్య ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి, అవసరమైన ధ్రువీకరణ చేపట్టాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఎవరైనా దరఖాస్తుదారులు నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, బోగస్ ధ్రువపత్రాలు లేదా ఇతర తప్పుడు పత్రాలను సమర్పించి ఓటరు నమోదుకు ప్రయత్నించినట్లు గుర్తిస్తే, అటువంటి వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహసీల్దార్ రాములు, శంషాబాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, శంషాబాద్ తహసీల్దార్ అమరలింగం, డిప్యూటీ తహసీల్దార్ నవతా రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఏనుగు నరసింహా రెడ్డి చేతుల మీదుగా ప్రజా కవిత పుస్తకాన్ని అందుకుంటున్న డాక్టర్ రూప

కవితా పుస్తకాన్ని అందుకున్న డాక్టర్ రూప

బుద్వేల్, అక్టోబరు 29 (ప్రభాత ఉదయం)

తెలంగాణ లోని పెద్ద పెద్ద కవుల సరసన శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ రూప చేరడం సంతోషకరమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం (తపస్) రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బాలక్రిష్ణ అన్నారు. తెలంగాణ బాషా సంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహ్మరెడ్డి చేతుల మీదుగా డాక్టర్ రూప ప్రజా కవిత పుస్తకాన్ని అందుకున్న నేపధ్యంలో బాలక్రిష్ణ మాట్లాడారు. తెలంగాణ కవుల జాబితా లో నందిని సిధ్ధారెడ్డి, ఏనుగు నరసింహ్మరెడ్డి, గోరెటి వెంకన్న లాంటి మహమహుల పేర్లు ఉన్నాయని, వారి సరసన డాక్టర్ రూప నిలవడం, ఆమె పేరు కూడా తెలంగాణ కవుల జాబితా లో రావడం శివరాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిందన్నారు.

సోషల్ మీడియా ఇంప్లూయన్సర్ పుర్కాన్ కిక్, టీ స్టాల్ నిర్వాహకుని మధ్య గొడవ

బుద్వేల్, అక్టోబరు 29 (ప్రభాత ఉదయం)

బుద్వేల్ రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ఓ పెట్రోల్ బంకు వద్ద గల టీ స్టాల్ వద్ద బుధవారం రాత్రి సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ పుర్కాన్ కిక్ కు మధ్య టీ స్టాల్ లో పనిచేసే రహీం అనే వ్యక్తి కి మధ్య గొడవ జరిగింది. మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. పుర్కాన్ కిక్ పెట్రోల్ బంకు ఆవరణలో గల స్టాల్ వద్ద టీ త్రాగే విషయంలో అందులో పనిచేసే రహీం కు మధ్య మాటా మాటా పెరిగింది. ఇరువురి మధ్య జరిగిన గొడవ ఒకరిపై ఒకరు చేయివేసుకునేదాకా వచ్చింది. ఈ విషయంపై పుర్కాన్ కిక్ మైలారేవుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. పుర్కాన్ కిక్ తనపై కూడా దాడి చేశాడని రహీం మరో ఫిర్యాదు ఇచ్చాడు. దీనిపై కూడా కేసు నమోదు చేస్తున్నామని ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరనున్న యువకులు

అంబేద్కర్ చౌరస్తా వద్ద చేరికల కార్యక్రమానికి ఏర్పాట్లు..

రాజేంద్రనగర్,అక్టోబర్29(ప్రభాత ఉదయం)



రాజేంద్రనగర్‌లో గురువారం బీజేపీలో చేరికల కార్యక్రమం నిర్వహించనున్నట్లు గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జి వై.శ్రీధర్‌తెలిపారు. రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న పీఎం-కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వద్ద పలువురు యువకులు బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువకులు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.చేరికల కార్యక్రమానికి బీజేపీ నాయకులు,కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



లక్ష్మీ గూడ లో సమస్యలు తెలుసుకుంటున్న టీడీపీ నాయకులు ఉస్కేమూరి విజయ్ కుమార్

లక్ష్మీగూడ బస్తీని అభివృద్ధి చేయాలి

టీడీపీ నేత ఉస్కెమూరి విజయ్ కుమార్

బుద్వేల్, అక్టోబరు 29 (ప్రభాత ఉదయం)

లక్ష్మీగూడ బస్తీలో రోడ్ల పై నీరు నిలచి ఉండటం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం లాంటి సమస్యలు ఉన్నాయని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని టీడీపీ మైలార్ దేవుపల్లి డివిజన్ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన స్థానిక నాయకులు సదానంద్ ముదిరాజ్, రాజు, పి రవి, మురళీమోహన్ తదితరులతో కలసి లక్ష్మీగూడ లో పర్యటించారు. లక్ష్మీగూడ లో అన్ని బస్తీలలో రోడ్లు వేయాలని కోరారు. చెత్త రహిత డివిజన్ గా మైలార్దేవుపల్లి డివిజన్ ను తీర్చిదిద్దడమే తన కర్తవ్యం అని గుర్తు చేశారు.

కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లో పార్కుల దుస్థితిపై జోనల్ కమిషనర్‌కు జనసేన నాయకుల వినతి

పార్కులను శుభ్రపరచి, పాముల బెడదను నివారించి, కాలనీవాసులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి

కూకట్‌పల్లి,అక్టోబర్29(ప్రభాత ఉదయం)




కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని పార్కులు సరైన నిర్వహణ లేక అధ్వానంగా మారుతున్నాయని, వాటిని తక్షణమే అభివృద్ధి చేసి, పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు కాలనీవాసుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన నాయకులు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని పార్కుల్లో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, చెత్తాచెదారం పేరుకుపోవడంతో పారిశుద్ధ్యం పూర్తిగా దెబ్బతింటోందని తెలిపారు. పార్కుల నిర్వహణపై సంబంధిత అధికారులు తగిన శ్రద్ధ చూపకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పిచ్చిమొక్కలతో పాముల సంచారం.. చిన్నారుల భద్రతపై ఆందోళన.పార్కుల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో పాముల బెడద తీవ్రమైందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం రాత్రివేళల్లోనే కాకుండా పగటిపూట కూడా పాములు సంచరిస్తూ, సమీపంలోని ఇళ్లలోకి వస్తున్నాయని తెలిపారు. దీంతో కాలనీవాసులు, ముఖ్యంగా చిన్నపిల్లల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని వివరించారు. పార్కుల్లో అపరిశుభ్ర వాతావరణం ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతోందని పేర్కొన్నారు. పార్కులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారకుండా చర్యలు తీసుకోవాలి పార్కులపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొన్ని ప్రాంతాలు మద్యం సేవించే వారికి అడ్డాగా మారుతున్నాయని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు జనసేన నాయకులు తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా సేదతీరేందుకు, పిల్లలు ఆడుకునేందుకు, వృద్ధులు నడక సాగించేందుకు ఉపయోగపడాల్సిన పార్కులు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ అధికారులు తక్షణమే స్పందించాలని, పార్కుల్లో పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేయాలని, పాముల సంచారాన్ని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పార్కుల నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: జోనల్ కమిషనర్ జనసేన నాయకులు సమర్పించిన వినతిపత్రాన్ని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ సానుకూలంగా స్వీకరించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు ఆయనకు వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన ఈ సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించి, పార్కులను పరిశుభ్రంగా, సురక్షితంగా తీర్చిదిద్దాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, ఆళ్ల నరేంద్ర, పోలేబోయిన శ్రీనివాస్ గోవిందా, పి. గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు



బాధిత కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థిక సాయం.

పాపన్నపేట అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

పాపన్నపేట మండలంలోని అబ్లాపూర్ గ్రామానికి చెందిన ముమ్మని బాలయ్య అకాల మరణం పట్ల బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు తన తరఫున 5 వేల ఆర్థిక సాయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో అబ్లాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కానాపురం లింగంగౌడ్, కొంపల్లి కిష్టయ్య, ముమ్మని బాగయ్య, ముమ్మని నర్సింలు, చాకలి కుమార్, శేగ్గరి నర్సింలు, శేగ్గరి రమేష్‌గౌడ్, సీతానగరం నరేష్, చీకోటి ఎల్లప్పతోపాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

సి.ఎం.సి. కమిషనర్ సృజనతో బండి రమేష్ సమావేశం

పార్కుల అభివృద్ధి, నాలాల ఆధునికీకరణ, రహదారుల విస్తరణ, -- :నల్లచెరువులో దుకాణాల ఏర్పాటు సహా పలు అభివృద్ధి పనులపై చర్చ

కూకట్ పల్లి అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన సి.ఎం.సి. కమిషనర్ సృజనను కలిసి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రజలకు నిత్యం ఎదురవుతున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన బండి రమేష్, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. పలు అభివృద్ధి పనులపై చర్చనియోజకవర్గంలో పార్కుల అభివృద్ధి, స్పాన్ లేక్ నాలా, బాలానగర్ నాలా అభివృద్ధి, ఆరవ దశలోని పార్కుకు రక్షణ గోడ నిర్మాణం వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా సబ్దాన్‌నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నెలకొన్న ఇంటి నంబర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వై జంక్షన్ ఫ్లైఓవర్ పనులు, అల్లాపూర్‌లోని ఇందు శ్మశానవాటికకు సంబంధించిన సమస్య, కూకట్‌పల్లి నియోజకవర్గంలో గ్రంథాలయం ఏర్పాటుకు స్థలం కేటాయింపు వంటి అంశాలను కూడా బండి రమేష్ ప్రస్తావించారు. వరదనీటి నిర్వహణ ప్రణాళికలో భాగంగా బాలానగర్ నాలా, జింకలవాడ నాలా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. నల్లచెరువు ప్రాంతంలో దుకాణాల ఏర్పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై కూడా కమిషనర్‌తో చర్చించారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం చూపడం అధికారుల ప్రాధాన్యంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మెరుగైన రహదారులు, పార్కులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సదుపాయాలు అందుబాటులోకి రావాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కూకట్‌పల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని బండి రమేష్ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు

పంట నష్టాలను తగ్గించి మెరుగైన దిగుబడులు సాధించేందుకు

సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

ఆలంపూర్ డివిజన్‌లో పంటల పరిశీలన -- రైతులకు శాస్త్రవేత్తల సూచనలు... తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త , కోఆర్డినేటర్, డా.పి.అర్చన





గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)

పంటల్లో చీడపీడలను ప్రారంభ దశలోనే గుర్తించి, శాస్త్రీయ సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఉ కోఆర్డినేటర్, డా.పి.అర్చన సూచించారు.బుధవారం ఆలంపూర్ డివిజన్ పరిధిలోని భుక్కాపురం, జోగులాంబ,ఆలంపూర్ గ్రామాల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం , ఆర్ ఏ ఆర్ ఎస్ పాలెం శాస్త్రవేత్తలు గురువారం పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిరప పంటలో బోరాన్, మెగ్నీషియం లోపాలను గుర్తించిన శాస్త్రవేత్తలు,వాటి నివారణకు లీటరు నీటికి ఒక గ్రాము బోరాన్, 4--5 గ్రాముల మెగ్నీషియం కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అనంతరం నాలుగు రోజుల వ్యవధిలో అగ్రోమిన్ మ్యాక్స్, మరో నాలుగు రోజుల తర్వాత ఫార్ములా-7 పిచికారీ చేయాలని తెలిపారు. పత్తి పంటలో గులాబీ రంగు కాయతొలుచు పురుగు ఉనికిని గుర్తించి,రెండో ఏర పూర్తయిన తర్వాత పంటను కొనసాగించడం ఆర్థికంగా లాభదాయకం కాని పరిస్థితుల్లో పంటను తొలగించి,పత్తి అవశేషాలను సక్రమంగా తొలగించాలని సూచించారు. సుమారు 50 రోజుల వయస్సున్న మినుము పంటలో పసుపు రంగు మొజాయిక్ వైరస్, మారుకా పురుగు లక్షణాలను గుర్తించారు. వైరస్ వ్యాప్తిని తగ్గించేందుకు రసం పీల్చే పురుగులను నియంత్రించాలని,మారుకా పురుగు నివారణకు ఎకరానికి 80 మి.లీ. యాంప్లిగో వినియోగించాలని సూచించారు. సుమారు 30 రోజుల వయస్సున్న శనగ పంటలో బీట్ ఆర్మీవార్మ్ పురుగు ఉనికిని గుర్తించి,గుడ్ల సమూహాలు, చిన్న లార్వాలను సేకరించి నాశనం చేయాలని, అవసరమైనప్పుడు సిఫారసు చేసిన జీవ నియంత్రణ పద్ధతులు, పురుగుమందులను వినియోగించాలని తెలిపారు. మొక్కజొన్నలో ఫాల్ ఆర్మీవార్మ్ పురుగు తీవ్రంగా ఆశించినందున పంటను తరచుగా పరిశీలిస్తూ, గుడ్ల సమూహాలు, చిన్న లార్వాలను తొలగించి, అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సుమారు రెండు నెలల వయస్సున్న పొగాకు పంట ఆరోగ్యంగా ఉన్నందున ప్రస్తుతం పురుగుమందుల పిచికారీ అవసరం లేదని, పంటను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. ఈ క్షేత్ర పరిశీలనలో పాలెం శాస్త్రవేత్తలు ఏ. శ్రీరామ్, కె. మమత,జి.మాధురి,డా. ఎం. శంకర్,ఆలంపూర్ డివిజన్ వ్యవసాయ అధికారి నాగార్జున, రైతులు పాల్గొన్నారు.

పూలు,కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధించిన తెలంగాణ రైతు దాడే రాజుకు కిసాన్ మహారాజ్ అవార్డు--2026





హైదరాబాద్,అక్టోబర్29(ప్రభాత ఉదయం)

తెలంగాణ రాష్ట్రం,షాద్‌నగర్ ప్రాంతంలోని షాబాద్ మండలం,కురువగూడ గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు దాడే రాజు కిసాన్ మహారాజ్ అవార్డు--2026 అందుకున్నారు.షేడ్‌నెట్ సాగు విధానంలో పూలు, కూరగాయల పంటలను విజయవంతంగా సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించడం,కూరగాయల విత్తనోత్పత్తిలో విశేష కృషి చేయడం ద్వారా ఆయన ఈ అవార్డుకు ఎంపికయ్యారు.రైతుల కృషి, అంకితభావం,వ్యవసాయ రంగానికి వారు అందిస్తున్న సేవలను గుర్తించి సత్కరించే లక్ష్యంతో వైజ్ టీవీ, మైవిలేజ్ సంస్థలు సంయుక్తంగా గురువారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో కిసాన్ మహారాజ్ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించాయి.దాడే రాజు షేడ్‌నెట్‌లో పూలు,కూరగాయలను సాగు చేస్తూ మెరుగైన దిగుబడులు సాధించడమే కాకుండా, కూరగాయల విత్తనోత్పత్తిలోనూ తన ప్రతిభను చాటుకున్నారు.ఆధునిక ఉద్యాన పంటల సాగు పద్ధతులను అనుసరిస్తూ,శాస్త్రీయ యాజమాన్య విధానాలతో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో ఆయన కృషి ప్రశంసనీయం.రక్షిత సాగు విధానాలైన షేడ్‌నెట్ సాగు,అధిక విలువ కలిగిన ఉద్యాన పంటల ఉత్పత్తి,నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చని దాడే రాజు సాధించిన విజయం చాటిచెబుతోంది.ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో వినియోగించుకోవాలనుకునే ఇతర రైతులకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు.తెలంగాణలో ఉద్యాన వ్యవసాయ అభివృద్ధికి, రైతుల ఆర్థిక ప్రగతికి,ఆధునిక సాగు పద్ధతుల విస్తరణకు కృషి చేస్తున్న ప్రగతిశీల రైతులను గుర్తించడం ఈ అవార్డు ప్రత్యేకత దాడే రాజుకు లభించిన ఈ గౌరవం ఆయన వ్యవసాయ నైపుణ్యానికి,నిరంతర కృషికి,రైతు సమాజానికి ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా నిలుస్తుంది.

పూల్ వేసి నీటిని వాడేస్తున్నారు

బుద్వేల్, అక్టోబరు 29 (ప్రభాత ఉదయం)



బుద్వేల్ గ్రీన్ సిటీ లో నీటి ట్యాంకర్

బుద్వేల్ గ్రీన్ సిటీ లో అక్రమ నీటి దందా ను అరికట్టాలనికాలనీ వాసులు కోరుతున్నారు. కొందరు వ్యక్తులు తమ స్వంత స్థలాలలో బోర్లు వేసి అక్కడి నుంచి ట్యాం కర్ల ద్వారా నీటిని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలలో గల హస్పీటల్స్, సాఫ్ట్వేర్ కంపెనీలకు రోజు కు 30 నుంచి 40 ట్యాంకర్లను సరఫరా చేస్తున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. బుద్వేల్ గ్రీన్ సిటీ లో ఉన్న రెండు డ్రై క్లీనింగ్ సెంటర్ లో కూడా బోర్లు వేసి నీటిని వాడేస్తున్నారని వాపోయారు. ప్రైవేటు వ్యక్తులు నీటి వ్యాపారం చేస్తుండగా తమ ఇండ్లలోని బోర్లలో గంటకు ఒకటి రెండు బిందెల నీరు మాత్రమే వస్తున్నాయని కాలనీ వాసులు చెబుతున్నారు.' నీటి వ్యాపారం చేయవద్దని సూచిస్తే బెదిరిం పులకు పాల్పడుతున్నారని వాపోయారు. రెవెన్యూ, పోలీస్, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి బుద్వేల్ గ్రీన్ సిటీ లో నీటి వ్యాపారాన్ని అరికట్టి ప్రజలకు మేలు చేయాలని కోరారు.

ఇతర ప్రాంతాలలో సైతం

బుద్వేల్ వర్మ కాలనీ, శివరాంపల్లి సులేమాన్ చెరువు పరిసర ప్రాంతం, శివరాంపల్లి మేడి బావి పరిసర ప్రాంతాలలో సైతం బోర్లు వేసి నీటి ని తోడేసి విక్రయిస్తున్నారని స్థానికులు వాపోయారు. వీటన్నింటిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608